
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

## డబ్బు...డబ్బు

- శిబ్బెన కళ్యాణ ప్రసాదరావు




'ట్రింగ్...ట్రింగ్...ట్రింగ్...'

జయా ఇండస్ట్రీస్ అధిపతి గోపాలరావు రెస్ట్ మీద నుంచి టెలిఫోన్ ఎత్తాడు.

"గోపాలరావు స్పీకింగ్!"

అటునుంచి మాట్లాడుతున్నారు. ఇటునుంచి గోపాలరావు వింటున్నాడు. ఫోన్ తిరిగి పెట్టేసాడు గోపాలరావు.

ఉద్వేగంతో గోపాలరావు నుదురు ముడుతలు పడింది. పెదిమలు బిగుసుకున్నాయి. కళ్ళు చిట్లిస్తూ నాలుగైదు నిముషాలు ఆలోచిస్తూ ఉండిపోయాడు. తిరిగి ఫోనందుకుని నెంబర్లు రింగ్ చేసాడు.

"నేను మీ నాన్న గోపాలరావుని. వెంటనే ఇంటికి రా. విషయమా... ఇంటికి రా చెబుతాను..." ఫోన్ పెట్టేసి మళ్లీ ఎత్తాడు.

అలా నాలుగైదుసార్లు ఫోన్ ఎత్తినా ఆయన మాట్లాడింది అంతే.

"నేను మీ నాన్న గోపాలరావుని. వెంటనే ఇంటికి రా. విషయమా? ఇంటికిరా చెబుతాను"

నాలుగుసార్లూ నలుగురు కొడుకులకూ పైమాటే చెప్పాడాయన.

కొడుకులకు ఫోన్ చేయడం పూర్తికాగానే తన లాయర్‌కు ఫోన్ చేసాడు గోపాలరావు.

"ఎవరూ! లాయర్ పరమేశంగారేనా? నమస్కారమండీ. నేనూ గోపాలరావును. వెంటనే మిమ్మల్ని కలవాల్సి వుంది. ఉంటారా. వెంటనే వస్తున్నాను"

ఫోన్ పెట్టేసి బలంగా ఊపిరి పీలుస్తూ రెండు మూడు నిముషాలు అలాగే ఉండిపోయాడాయన. డ్రాయర్లన్నీ లాక్ చేసి కుర్చీలోంచి పైకి లేచాడు. ఆయన మొహంలో ఎటువంటి భావమూ కనిపించడంలేదు. ఆ నగరంలో పేరున్న వ్యాపారవేత్త ఆయన. ముఖాన్నిబట్టి ఆయన ఆలోచనలు కనుక్కోవడం చాలా కష్టం.

★★★

"వెంటనే రమ్మన్నారు నాన్న. ఎందుకు రమ్మన్నారో నీకేమైనా తెలుసా?" తల్లి ముఖంలోకి ఆత్రంగా చూసాడు రామారావు.

మిగిలిన ముగ్గురు కొడుకులూ రమేష్, సుధాకర్, ప్రభాకర్ అమ్మవైపు ఆత్రంగా చూసారు. తండ్రి తమ నలుగురినీ ఒకేసారి పిలిపించడం ఆశ్చర్యం

కలిగించింది. తండ్రి ఆరోగ్యం గురించి వాళ్లకు అనుమానంలేదు. ఆయన రోజూ యోగా చేస్తాడు. మరి ఇంత హఠాత్తుగా తమనెందుకు పిలిపించినట్లు? నలుగురూ ఒకసారి తల్లివైపు చూసి గదిలోనుంచి బయటికి వచ్చారు.

"ఏరా! నాన్న నీకేమీ చెప్పలేదా?" రామారావు తమ్ముడ్ని అడిగాడు.

"లేదన్నయ్యా. వెంటనే ఇంటికి రమ్మన్నాడు. సెలవు పెట్టేసి వచ్చేసాను" చిన్నతమ్ముడు ప్రభాకర్ చెప్పాడు.

"నాకూ ఏమీ చెప్పలేదన్నయ్యా. వెంటనే రమ్మన్నాడు. సెలవు రాసిచ్చి వెంటనే బండెక్కాను" రామారావు ముఖం చూస్తూ చెప్పాడు రమేష్.

"మరి ఎందుకు రమ్మన్నట్టు? నాన్న ఆరోగ్యం బాగానే వుందికదా"

"ఆయన ఆరోగ్యానికి ఇబ్బందేమిటి? రోజూ వ్యాయామం చేస్తారు. మహా డిసిప్లిన్ కదా"

"మరి ఎందుకు పిలిపించినట్లు మనందర్నీ" విసుక్కున్నాడు రామారావు. తమ్ముళ్లెవ్వరూ నోరెత్తలేదు.

## కొంపముంచిన కామెంట్స్

ఫ్రాన్స్ వాక్ స్వాతంత్ర్యం ఉన్న దేశం. 44 ఏళ్ళ వయస్సున్న ప్రఖ్యాత నవలాకారుడు మైఖేల్ హౌలెబెక్ ఆమధ్య వైర్ అనే పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'ప్రపంచదేశాల్లో అతి మూర్ఖమైన మతం ఇస్లాం' అన్నాడట. దాంతో పారిస్ మసీదు అధిపతులు అతని మీద కేసు పెట్టారట. ఆ దేశంలో వాక్ స్వాతంత్ర్యానికి ఎంతవరకూ హద్దులున్నాయో ఇప్పుడు న్యాయాధిపతులు నిర్ణయించాలి.

## మౌగ్లీ తిరిగిరాక

డిస్నీ ఫిలిమ్స్ వారు జంగిల్‌బుక్ కథని 1967లో వదిలిపెట్టేశారు. మౌగ్లీ శాంతి అనే అమ్మాయితో స్నేహం చేసి తన అడవి స్నేహితుల్ని భాలూని, బఘీరాని వదిలిపెట్టి విలేజ్ వైపు వెళ్లిపోవడంతో జంగిల్‌బుక్ కథ ఆగిపోయింది. అయితే తర్వాత మౌగ్లీ ఏమయ్యాడు అన్న ప్రశ్న మిగిలిపోయింది. విలేజ్‌లోని వాతావరణం సరిపడక ఓ రాత్రి అర్ధంతరంగా అడవిలోకి వెళ్లిపోవడంతో జంగిల్‌బుక్-2కథ ఆరంభం కానుంది. వాణ్ని అడవిలో ఎవరు ముందు చూస్తారు? పాత స్నేహితులు భాలూ, బఘీరాలా? లేక జంగిల్ పెట్రోల్ చేసే కల్నల్ హాథియా? లేక పాత శత్రువులు టైగర్ షేర్‌ఖాన్, కొండచిలువ కా లు వాడికి ఎదురుపడతారా? రాబోయే కథా చిత్రం కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

-తటవర్తి




"అనవసరంగా మనల్ని పిలిపించరు నాన్నగారు. ఇంత అర్జంటుగా పిలిచారంటే ఏదో వుంది"

"ఉంది నిజమే. అయితే ఏమిటది?"

"అదేకదా అర్థం కావడంలేదు. పెద్దాయన, పెద్ద వయసు, ఎంత ఎక్సర్‌సైజులు చేస్తున్నా ఆరోగ్యాన్ని ఖచ్చితంగా చెప్పలేంకదా. ముందు జాగ్రత్త కోసం రమ్మన్నాడేమోరా?" అనుమానం వెలిబుచ్చాడు రమేష్.

మిగిలిన అందరికీ రమేష్ అనుమానం సరిగ్గానే అనిపించింది. నిజమే కావచ్చు. ఎంతయినా పెద్ద వయస్సు కదా! అందరూ అనుమానంగా ఒకరి వైపు ఒకరు చూసుకున్నారు. అప్పటివరకూ రానటువంటి కొన్ని కొన్ని ఆలోచనలు మిగిలిన వారు పసిగడతారేమోననుకుంటూ, అటువంటి భయంకరమైన ఆలోచనలు ప్రారంభమయ్యాయి గోపాలరావు కొడుకుల్లో.

'తండ్రి ఈ మేడ తనకి రాసిస్తాడా? కనీసం అయిదులక్షల విలువ చేస్తుంది' ఒరగా భవంతి అందచందాలను చూసుకుని పరవశించిపోయాడు రామారావు. తండ్రి మామిడి తోటను తలచుకుంటూ రంగరంగుల కలలు కనడం మొదలుపెట్టాడు రమేష్. తండ్రి ఆస్తిపాస్తుల గురించి కొడుకులు నలుగురూ రకరకాల ఊహాగానాల్లో తేలిపోతూ తమ తమ ఆలోచనలు అవతలివారు గమనిస్తున్నారేమోనని ఒకరివైపు ఒకర దొంగ చూపులు చూసుకోసాగారు.

***

"అందరూ అయిపోయారా?" లాయర్ పార్వతీశం గదిలోకి అడుగుపెట్టి సీరియస్‌గా ప్రశ్నించాడు గోపాలరావు.

బట్టతల తడుముకుంటూ "ఆ... అందరూ అయిపోయారు" అన్నాడు పార్వతీశం. గోపాలరావు తలుపులు రెండూ మూసి పార్వతీశం కూర్చున్న వైపునకు అడుగులు వేసాడు.

"అదేమిట్రా! తలుపులు మూసి మరీ వస్తున్నావు.కొంపదీసి నన్ను మర్డర్ చేసేయవుకదా. అందులో ఇప్పుడు నువ్వున్న పరిస్థితి సామాన్యమైనది కాదు మరి" అన్నాడు పార్వతీశం.

"చంపక చంపక నిన్నే చంపాలా? నీలాంటి పిరికి వెధవను చంపేకంటే ఏ కోడిపుంజును చంపినా కొంత పౌరుషం వుంటుందిరా" అన్నాడు గోపాలరావు కుర్చీలో కూలబడుతూ.

"ఏడ్చావులేగానీ నీ కొడుకులందరూ వచ్చేసినట్టేనా?"

"అందులో సందేహమేముంటుంది? అందరూ వచ్చేసి వుంటారు. నేను ఎందుకు రమ్మన్నానో అర్థం కాక వాళ్లల్లో వాళ్ళే మల్లగుల్లాలు పడుతుంటారు"

"అసలందుకే కదురా నేనీ సలహా చెప్పింది" అన్నాడు పార్వతీశం.

"నీ బోడి సలహా ఎందుకు విన్నానా అని ఇప్పుడు బాధపడుతున్నానురా?" కొద్దిగా విసుక్కున్నాడు గోపాలరావు.

"అదేమిట్రా అలా తీసిపారేశావు నన్నూ, నా సలహానీ"

"ఒరేయ్ నేనీ మోసం చేయలేన్నురా?" అన్నాడు గోపాలరావు.

"రేయ్...ఏమిట్రా ఈ పని? జారిపోతున్నావు జాగ్రత్త. ఇలాగైతే నీ గతి అధోగతేనని మర్చిపోకు" కాస్త సీరియస్‌గా హెచ్చరించాడు పార్వతీశం.

"నేనే గతిపట్టినా ఫర్వాలేదురా. ఎవర్నీ మోసం చేసి ఎరుగను ఇప్పటిదాకా! ఈ వయసులో అందులో కన్న కొడుకులను మోసం చెయ్యమంటావా?"

"కన్నకొడుకులు కాబట్టే నిగ్గుతేల్చుకోమంటున్నాను. నీ సుఖాలనీ గాదు నీ కష్టాలను గూడా పంచుకోవడానికి వాళ్ళు సిద్ధపడాలి. వాళ్ళు నీ కొడుకులురా. వాళ్ళు పంచుకోకపోతే ఎవరు పంచుకుంటారు. అగ్నిపరీక్షలోనే నిజాయితీ నిగ్గుతేలాలి గానీ" మిత్రుడి కళ్లల్లోకి చూస్తూ హెచ్చరించాడు పార్వ

తీశం.

"చెయ్యలేను. నేను చెయ్యలేను. నా స్వార్థం కోసం ఎవ్వరినీ నేను మోసం చెయ్యలేను. రేపు మూడోనాడు ఏదో జరుగుతుందని ఈనాడే మోసం చెయ్యమంటావా? నా చాతకాదు..నేను చెయ్యలేను"

"నోర్ముయ్. నీ మంచికోసం నేను చెబుతూ ఉంటే ఏదేదో మాట్లాడేస్తు న్నావే? నీకసలు బుద్ధుందా? నిజంగా నువ్వు వ్యాపారస్తుడివేనా? అన్నిటినీ తట్టుకోగలిగిన వాడే వ్యాపారస్తుడిగా నిలద్రొక్కుకుంటాడు. వ్యాపారానికి మంచీ చెడ్డా తెలుసుకోవద్దా..?"

"అది వస్తువుల విషయంలోరా పార్వతీశం. ఇలా కన్నబిడ్డల విష యంలో ఇలా చేయాలనుకోవడం ఏమిట్రా..?"

"ప్రపంచంలో భగవంతుని సృష్టిలో అన్నీ వస్తువులేరా గోపాలం. అసలూ కల్తీ తెలుసుకోవడం మన కనీసబాధ్యత. ఒక్కొక్కసారి అసలు కంటే కల్తీయే డాబుగా మిరుమిట్లు గొలుతూ కంటిని చెదరగొడుతుంది. ఒక వ్యాపారవేత్తగా నీకీ విషయం తెలియంది కాదు. ఆ మాత్రం ధైర్యం లేదా నీకు" సూటిగా ప్రశ్నించాడు పార్వతీశం మిత్రుడ్ని.

"ఇదేమి ధైర్యంరా... మోసం చేయడం ధైర్యమా?"

"నిజం నిప్పులాంటిదిరా గోపాలం. నిజాన్ని తెలుసుకోవడానికి, ఒప్పు కోవడానికి నిజంగా ధైర్యం కావాలిరా..." రెచ్చగొట్టాడు పార్వతీశం.

"నువ్వేన్ని చెప్పినా..." సంశయంగా తలాడించాడు గోపాలరావు.

స్నేహితుడి భుజం చరిచాడు పార్వతీశం.

"గోపాలం! నేను నీ ప్రాణ స్నేహితుడిని. నీకు అపకారం చేస్తానా? .." అన్నాడు లాయర్.

లాయర్ మాటలు వింటూ కూర్చున్నాడు గోపాలరావు.

★★★

కొడుకుల వైపు సూటిగా చూశాడు గోపాలరావు. పార్వతీశంతో మాట్లా డుతున్నప్పుడు ఉన్న బేలతనం, జాలితనం, అతని ముఖంలో కాగడా వేసి వెదకినా కనిపించవు.

"అందరూ బాగున్నారా? అనుకోని అవాంతరం వచ్చిపడిందిరా. అందుకే వెంటనే రమ్మనమని ఫోన్ చేశాను. నేనుగా మీకు విషయాన్ని చెప్ప లేనేమోనని ఇదుగో.. నా మిత్రుడు లాయర్ పార్వతీశాన్ని పిలిపించాను. కంగారుపడకుండా ఆయన చెప్పేది పూర్తిగా వినండి. తొందరపడవద్దు. తొందరపడడం వలన చెడిపోతామేగానీ బాగుపడం. ఆ విషయం గుర్తుంచు కోండి" గోపాలరావు కంఠం స్పష్టంగా, నిమ్మళంగా వినిపించింది.

గోపాలరావు పర్సనల్ గదిలో ఉన్నారు అందరూ. లాయర్ పరమేశాన్ని చూడగానే గుబులు పుట్టింది గోపాలరావు కొడుకుల్లో. తండ్రి ఒక్కడే ఉంటే తమకు ఏది కావాలో అది కాస్త గట్టిగా చెప్పి స్వంతం చేసుకుందామనుకు న్నారు వాళ్లు. కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తూ ఉంటే ఇవ్వాల్సిందేదో అంతా తండ్రే సిద్ధం చేసి కాగితాలు కూడా తయారుచేసి ఏకంగా లాయర్‌తో వచ్చి కూర్చున్నాడు. ఇక తమ ఇష్టాయిష్టాలు ఏం సాగుతాయి? ఏది ఎవరికి రాసిస్తే అదే వస్తుంది వారికి. అయినా ఇదేం ఖర్మ! తండ్రి చచ్చేముందు, ఆస్తి పంచేముందు, ఎవరికేది ఇష్టమో అడగనైనా అడగాలని లేదా? తన ఇష్ట మొచ్చినట్లు ఏదో ఒకటి రాసి ఇచ్చేయడమేనా? లాయర్‌ను చూడడం తోటే తండ్రి వీలునామా వ్రాయించేశాడనే నమ్మకం బలపడిపోయింది వారిలో. లాయర్ పార్వతీశం తన ఫైలును ఒకసారి చూసుకున్నాడు. పైన తిరుగుతున్న ఫ్యాన్ వైపు చూశాడు. బట్టతలనొకసారి అలవాటుగా తడుము కున్నాడు. చివరిసారిగా గోపాలరావు కొడుకుల వైపు చూశాడు.

"అబ్బాయిలూ! ఈ పరిస్థితి చాలా ఘోరమైనది. ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను..." మళ్ళీ బట్టతల తడుముకున్నాడు పరమేశం.

"నిజానికి ఎలా చెప్పాలో అర్థంకావడం లేదంటే నమ్మండి. ఇప్పటి ఈ పరిస్థితి చాలా...చాలా...ఘోరం..." మళ్లీ బట్టతల తడుముకున్నాడు లాయరు.

"అబ్బా! ఇలాంటివి చెప్పాల్సి రావడం నిజంగా కష్టమే! చెప్పాలంటే నోరు రావడం లేదుమరి.."

మళ్ళీ బట్టతల తడుముకున్నాడు పార్వతీశం.

"సరే! లాయర్ని గనుక ఎలాగూ తప్పదు.."

మళ్ళీ ఫైనల్‌గా పైన తిరుగుతున్న ఫ్యాన్ గాలికి అల్లా కదులుతున్న బట్టతల పైన వెంట్రుకలను తడుముకున్నాడు లాయర్ పార్వతీశం చిన్నగా దగ్గి గొంతు సవరించుకున్నాడు.

"అందరూ జాగ్రత్తగా వినండి. కొన్ని విషయాలు చాలా కఠినంగా ఉంటాయి. మీ తండ్రిగారు గోపాలరావుగారు...జయా ఇండస్ట్రీస్ ఓనరు. ప్రస్తుతం...ప్రస్తుతం..." ఒకసారి పెదవులు తడుపుకున్నాడు పరమేశ్వరం.



## పరిమళభరితం

తెలుగు ప్రేక్షకుల నాడిని బాగా పట్టేస్తే ఏ తారకైనా తిరుగే ఉండదు. అచ్చం తెలుగింటి అమ్మాయిలా కన్పించే మీరాజాస్మిన్ తెలుగు వారి చేత ఈ 'అమ్మాయి బాగుంది' అన్పించుకుని ఇప్పుడు తెలుగుతో పాటూ తమిళ, కన్నడ చిత్రాల్లో నటించే ఛాన్సులు కొట్టేసింది. చూడగానే ఆకట్టుకునే అందం, పలకరించగానే పెదాలపై తొణికసలాడే చిరుదరహాసం వీటన్నిటికి తోడు మంచి పరిమళంలాంటి పేరు ఆమెకి ప్లస్ పాయింట్లట. ఈ అనుకూలాంశాలతో ఆమె ఎలాంటి అవకాశాలు చేజిక్కించుకుంటుందో చూడాలి మరి!



"చెప్పండి.. ఏమీ చెప్పరేమిటి? ఏదేదో చెబుతున్నారు గానీ విషయమేమిటో..." గోపాలరావు పెద్ద కొడుకు రామారావు మాటలను మధ్యలోనే తుంచేస్తూ స్పష్టంగా చెప్పాడు లాయర్ పరమేశం.

"...నిండా అప్పుల్లో..యాభైలక్షల అప్పుల్లో మునిగిపోయి ఉన్నారు..."

భూకంపం వచ్చి తాము కూర్చున్న భవనం మొత్తం ఒక్కసారిగా కదిలిపోయినట్లైనది గోపాలరావు నలుగురు కొడుకులకు. పిడుగులు ఒకేసారి గుంపుగా వచ్చి వాళ్ళ ప్రక్కన పడినా వాళ్ళు అంతగా బెదిరిపోయేవారు కాదు.రామారావు, రమేష్, సుధాకర్, ప్రభాకర్‌ల కళ్ళు పత్తికాయల్లా విశాలంగా విచ్చుకున్నాయి. ఆశ్చర్యం, దిగ్భ్రాంతి, భయం, సంశయం, ఇంకా అర్థంకాని భావాలు ఒక్కసారిగా ప్రతిఫలించాయి.

"ఏమంటున్నారు? మా నాన్నగారికి అప్పులా..యాభై లక్షల రూపాయలు అప్పులా...?! వాట్ నాన్సెన్స్ టాకింగ్ దిస్ ఈజ్..."నిశ్శబ్ద నీరవ సంధ్యా సమయంలో పేలిన వేటగాడి చేతిలోని రైఫిల్ నుండి విడివడిన తుపాకీ గుండు భీకర దిక్ప్రకంపిత ప్రళయ నాదంలా రామారావు కంఠనాళాలను ఛేదించుకుని గదిని కంపింపచేసిందా వాక్యం. మిగిలిన ముగ్గురు అన్నదమ్ములూ మతి ఉన్నదో, లేదో తెలియని అయోమయంలో లాయర్ వైపు పిచ్చి చూపులు చూడసాగారు.

"కూల్...కూల్... మైడియర్ ఫ్రెండ్స్. ప్లీజ్! బీ కూల్..అక్షరాలా మీ తండ్రిగారు.. జయా ఇండస్ట్రీస్ అధిపతి.. గోపాలరావుగారు, యాభైలక్షల రూపాయల అప్పుల్లో కూరుకుపోయి ఉన్నారు. ఇటీజ్ ట్రూ? రియల్లీ ట్రూ... ఈ మాట మీకు చెప్పడానికే గాదు...సరైన చర్య తీసుకుందామనే నా మిత్రుడు గనుక నేను వచ్చాను.."

అన్నదమ్ములలోని దిగ్భ్రాంతి అప్పటికి కొద్దిగా తగ్గింది. అయినా వారి మనస్సుల్లో అపనమ్మకం ఛాయలు పాయలు పాయలుగా వేలాడుతూనే ఉన్నాయి.

"సారీ లాయర్ అంకుల్! ఏదో తొందరపడి మాట జారాను. మా తండ్రిగారికి మీరు చిన్ననాటి స్నేహితులని మాకు తెలుసు. ఇప్పటికీ మీ మాటలు మేము సరిగ్గా నమ్మలేకపోతున్నాం. మా నాన్నగారికి అప్పులా? యాభై లక్షల అప్పులా?" రామారావు తనలోని ఆవేశాన్ని తగ్గించుకుంటూ ప్రశ్నించాడు.

అతడి మాటల నిండా సంశయం తొంగిచూసింది.

"కూల్...బీకూల్. ఎందుకంతలా ఆశ్చర్యపోతున్నారు మీరు? ఇంత పెద్ద వ్యాపారంలో లక్షలు...లక్షలు లాభాలు వచ్చినట్లే.. లక్షలు...లక్షలు.. నష్టాలూ రావడం సహజం. ఇప్పుడు జరగాల్సింది చూడండి!" హితబోధ చేశాడు లాయర్.

"జరగాల్సిందేమున్నది...అసలు ఇంత అప్పులు ఎలా అయినాయి నాన్నా?" రామారావు నిరసనగా ప్రశ్నించాడు తండ్రి వైపు తిరిగి. మిగిలిన ముగ్గురు కొడుకుల కళ్ళల్లోనూ నిరసన తొంగిచూసింది.

గోపాలరావు ముఖం ఎర్రగా పండిన టమోటాలా అరుణవర్ణాన్ని పులుముకుంది.

ఆయన తలను మరింతగా దించుకున్నారు.

"ఆ వివరాలు చెప్పగలిగిన పరిస్థితిలో మీ తండ్రిగారు లేరు. జయా ఇండస్ట్రీస్‌కి చెందిన కొన్ని టెక్నికల్ పరికరాలను ఇతర దేశాలకు పంపిస్తున్న సంగతి మీకు తెలిసిందే కదా! ఈ సంవత్సరం అలాగే పంపారు. ఇతర దేశాల నుంచి అవే వస్తువులు ఒక్కసారిగా అతి తక్కువధరలతో ఆయా దేశాల మార్కెట్లలో పెద్ద ఎత్తున దిగుమతి అయ్యాయి. అంతే! జయా ఇండస్ట్రీస్‌కి సంబంధించిన వస్తువుల ధరలు ఒక్కసారిగా కూలిపోయాయి. పోయిన సంవత్సరం ఆ దేశాలలో ఉన్న గిరాకీని చూసి బయటినుంచి లక్షలాదిరూపాయలు అప్పు తెచ్చి ప్రొడక్షన్ పెంచారు మీ తండ్రిగారు. రేటు పడిపోవడంతో ఒక్కసారిగా దెబ్బతిన్నారాయన.. అప్పులిచ్చిన వాళ్ళు వత్తిడి చేయడం మొదలుపెట్టారు. ఈ సమయంలో మీరే ముందు నిలవాలి. ఈ కష్టకాలంలో నలుగురు కొడుకులూ నాలుగు చేతులు వేస్తే..."

"మేమా? మా దగ్గరేమున్నది? ఏదో పెద్ద ఉద్యోగాలు చేస్తున్నామన్న పేరేగానీ... మేమేం చేయగలం?"

రామారావు మాటలు త్రుంచేస్తూ అందుకున్నాడు లాయర్.

"రామారావ్. నువ్వు ఉత్త రామారావువి గాదు. డాక్టర్ రామారావువి. మిగిలిన ముగ్గురూ అయిదంకెల జీతాలందుకుంటున్నవారు. మీ తండ్రిగారితో, మీ కుటుంబంతో నాకున్న పరిచయం వల్ల ఇంతగా చెబుతున్నాను. ఈ భవంతిని, జయా ఇండస్ట్రీస్ ముఖ్య భాగాలను వదిలిపెట్టి లెక్కలు గడితే ముప్పై లక్షలు లెక్క వచ్చాయి గోపాలరావు స్థిరాస్తులు. ఇంక ఇరవై.."

"అంత సొమ్ము మా దగ్గర ఎక్కడిది అంకుల్? సంపాదనలు పెద్దగా కనిపిస్తున్నా మా ఖర్చులకే సరిపోతున్నాయవి..."

"మీరలా అంటే ఎలా కుదురుతుంది చెప్పండి? మీ నలుగురికీ మీ తండ్రి ఎంతెంత ఆస్తులిచ్చినదీ నాకు బాగా తెలుసు. కాస్త పెద్ద మనసుతో మీ నలు

## హెర్బల్ డిటర్జెంట్

పూనాలోని జ్ఞానప్రబోధిని హైస్కూల్లోని ఐదుగురు టీనేజ్ అమ్మాయిలు తమ స్కూలు ల్యాబ్‌లో ఒక హెర్బల్ డిటర్జెంట్ పౌడర్ని తయారు చేసినందుకు వాళ్ళ సైన్స్ టాలెంట్‌కి దేశ ప్రధాన సైంటిఫిక్ సంస్థ సిఎస్ఐఆర్ వాళ్లకి మెరిట్ సర్టిఫికెట్‌తోపాటు పదివేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. 'పదోతరగతి చదువుతున్న మా పిల్లలు ఈప్రత్యేక అవార్డు వచ్చినందుకు పరమానందపడుతున్నారు. ఈ డిటర్జెంట్‌లో మా పిల్లలు శెనగపిండిని ప్రధాన వస్తువుగా వాడారంతే' అంటున్నారు వాళ్ళ రీసెర్చిలో సహకరించిన సైన్స్ టీచర్ నేహా అభ్యంకర్. 'ఫార్ములాలో కొద్దిగా మార్పులు చేస్తే ఈ పౌడర్ని కమర్షియల్‌గా పెద్ద ఎత్తున తయారు చేయవచ్చు' అంటున్నారు ప్రముఖ శాస్త్రజ్ఞురాలు పల్లవీ రాయకర్.

## బ్రిడ్జి దొంగతనం

బోస్నియా దేశంలో మోస్టర్ అనే పర్వతప్రాంతపు గ్రామంలో ఆస్ట్రో హంగేరియన్ రాచరికపు కాలపునాటి అంటే 150 ఏళ్లనాటి 18మీటర్ల బ్రిడ్జిని ఇటీవల దొంగలు ఎత్తుకుపోయారట. గ్రామస్థులు ఎక్కువగా వాడకపోవడం మూలానో ఏమో ఏడుగురు దొంగలు రోజుల తరబడి అక్కడ తిష్టవేసి ఆ మెటల్ బ్రిడ్జిని ఏ పార్టుకాపార్టు విడదీసి లోకల్ మార్కెట్లో తూకానికి అమ్ముదామని లారీల్లోకి లోడు చేయడం గ్రామస్థులు చూసి పోలీసులకి ఆచూకీ ఇచ్చారు.

-తటవర్తి



గురూ ముందుకు వస్తే మీ నాన్నగారు ఈ దుస్థితినించి బయటపడగలరు. కొడుకులు...మీరే వెనకడుగు వేస్తే ఆయన్ను ఆపద సమయంలో ఆదుకునే దెవరు?'' బ్రతిమిలాడుతున్నట్లు అడిగారు లాయరు.

"ఆయన మాకిచ్చిన స్థిరాస్తుల్ని తిరిగి తీసుకోవాలనడం ఏం బాగుం టుంది? అయినా అవన్నీ కలిపి ఇప్పుడప్పుల్ని తీర్చి మళ్ళీ రిస్క్ తీసుకునే కంటే ఆ భవంతి ఉంచుకుని ఆ జయా ఇండస్ట్రీస్‌ను అమ్మేస్తే అప్పు మొత్తం తీరిపోయి...''

గోపాలరావు కళ్ళు అగ్నిగుండాల్లా ప్రజ్వరిల్లాయి. తలపైకెత్తిన ఆయన కళ్ల వైపు చూడలేక మాటలు ఆపేశాడు రామారావు.

"ఈనాడిలా మీరు ఉండగలిగారంటే...అయిదంకెల సంపాదనతో దొర బాబుల్లా బ్రతుకుతున్నారంటే నేను పెంచి పెద్ద చేసిన జయా ఇండస్ట్రీసే కారణంరా. ఇన్ని మాటలెందుకు! నష్టం వచ్చింది...పెద్ద దెబ్బే తిన్నాను. నిన్న మొన్నటిదాకా మీ పేర బెట్టిన స్థిరాస్తుల్ని తిరిగి నాకందిస్తే ఆ డబ్బూ..ఈ డబ్బూ కలిపి యాభై లక్షల అప్పూ తీర్చేస్తాను. నేను మీ పేర రాసిన స్థిరాస్తుల్ని నా కప్పగిస్తే చాలు..'' ఆశగా కొడుకుల వైపు చూశాడు గోపాలరావు.

నలుగురిలో ఎవరూ మాట్లాడలేదు. "ఏమిట్రా? మాట్లాడరేమిటి?''

"జయా ఇండస్ట్రీని అమ్మిపారేస్తే అప్పులన్నీ దాదాపుగా తీరిపోతాయి కదా నాన్నా? మాకిచ్చిన ఆస్తుల్ని కూడా అప్పులోళ్లకి కట్టబెట్టి ఆ ఇండస్ట్రీని ఉంచుకోవడమెందుకు? దాన్ని... దాన్ని...''

"దాన్ని అమ్మమంటారా? మీకు నేను స్వయంగా, నేను ఇచ్చిన ఆస్తుల్ని కూడా నాకోసం అమ్మనంటారు అంతేనా?..'' సూటిగా అడిగాడు గోపాల రావు.

కొడుకులు నలుగురూ తలలు దించుకున్నారు. ఇప్పుడు ఏమీ మాట్లా డినా తంటాలాగున్నది. విషయం ఇదని తెలిస్తే అసలు వచ్చేవాళ్లమే కాదు. ఎంత తొందరగా ఈ ఇంటినుంచి బయటపడితే అంత మంచిది. నలుగురి లోను ఇదే ఆలోచన గిరికీలు కొట్టసాగింది.

"విషయం ఇదని తెలిస్తే అసలు వచ్చేవారు కాదనుకుంటాను'' కోపంతో మండిపడ్డాడు గోపాలరావు. కొడుకులు ఏమీ మాట్లాడలేదు.

"చెప్పండ్రా! ఏదో ఒకటి చెప్పి చావండి. సహాయం చేస్తారా? చెయ్యరా..'' గోపాలరావు కంఠనాదం గది గోడలను ప్రకంపింపచేసింది. కొడుకుల ప్రవర్తనతో గోపాలరావు దెబ్బతిన్న మృగరాజులా మారిపో యాడు.

కొడుకులు తలలెత్తలేదు. తలలెత్తితే ఎక్కడ తండ్రి తమను మభ్యపెట్టి, బెదరగొట్టి, మొహమాటపెట్టి తమకు ఇంతకుముందు అందించిన ఆస్తులు తిరిగి వెనక్కు లాక్కుంటాడోనని వణికిపోతున్నారు వాళ్లందరూ. లాయర్ తండ్రీ కొడుకులను గమనిస్తూ కూర్చున్నాడు.

"చెప్పి చావడానికి ధైర్యం చాలడంలేదా? సరే...సరే..ఇక లేచి దయచె య్యండి''తండ్రి మాటలు పూర్తిగాక ముందే నలుగురు కొడుకులూ నిశ్శ బ్దంగా పైకి లేచి మరింత నిశ్శబ్దంగా గుమ్మం వైపు తిరిగారు. అప్పుడు నవ్వాడు లాయర్. అతడి నవ్వు పెరిగి పెరిగి గది గోడలు తాకి తాకి విరిగి పడసాగింది. కడుపు పట్టుకుని మరీ మరీ నవ్వాడు. గోపాలరావు స్నేహితుడి భుజంపై చెయ్యి వేసి గట్టిగా నవ్వాడు. కొడుకులు తొలిసారిగా అనుమా నంగా వెనక్కి తిరిగి చూశారు.

"ఒరే వెధవల్లారా! ఇది లాయర్ ఆడించిన నాటకంరా. ఈసారి జయా ఇండస్ట్రీస్ విపరీతంగా లాభాలు ఆర్జించింది. మీ నలుగురికి తలాకాస్త స్థిరా స్తులు రాసి ఇద్దామనుకున్నాను. ఈ పరమేశం నా కళ్ళు తెరిపించాడు. "నీ అవసరానికి నీ బిడ్డలు సహాయం చేస్తారా?'' ఈ ఒక్క ప్రశ్నే అతడు వేశాడు. నా కొడుకులు శ్రీరామచంద్రులన్నాను. కాస్త పరీక్షించి చూడమన్నాడు. మీరు శ్రీరామచంద్రులనుకుని...తండ్రికి ముందు నిలబడి చేతులందిస్తారని అనుకుని నష్టం వచ్చినట్టు నాటకమాడాను.

ఇంతవాళ్ళను ఇంత వాళ్ళుగా చెయ్యడానికి నా కష్టం పనికి వచ్చింది. నాకు ఇబ్బంది అనేసరికి నాకు సాయంగా నిలబడతారనుకున్న కొడుకులు తప్పించుకోవడానికే సిద్ధపడ్డారు. మా ఆస్తులు మాత్రం మీకు కావాలి. మా కష్టాలు మాత్రం మీకు అక్కర్లేదు. తల్లిదండ్రుల్ని ఒదిలేసుకుంటున్నారా ఈ తరం కొడుకులు? మాకంటే డబ్బే ముఖ్యమైందా మీకు? కడుపు కట్టుకుని బిడ్డల కడుపులు నింపుతున్న తల్లిదండ్రులకంటే జవజీవాలు లేని తెల్లకాగి తాలనే ప్రేమిస్తున్నార్రా ఈనాటి తరం? డబ్బు...డబ్బు... తప్ప ఇంకేమీ అక్క రలేదా మీకు? డబ్బే మీకు ప్రాణమా?''

బిక్క చచ్చిపోయిన కొడుకుల ముఖాలలో ప్రేతకళ వచ్చేసింది. తండ్రిని చూడలేక తలలు దించుకున్నారు.

★



## అవే శాశ్వతం

సినిమాల్లో అందానికి ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అందంతో పాటూ అభినయానికి ప్రాధాన్యం ఇస్తే ఇక తిరుగే ఉండదు. అందాలతార టాబూకి అభినయం అంటేనే ఇష్టంట. అభి నయానికి తగ్గ అందం ఉంటే ఈరంగంలో బాగా రాణించ వచ్చు అంటోంది. 'నేనెప్పుడూ అందంకంటే సినిమాలో నా పాత్ర గురించే ఎక్కువగా ఆలో చిస్తాను. అభినయానికి ఎక్కువ అవకాశం ఇచ్చే పాత్ర కోసం నేనె ప్పుడూ అన్వేషిస్తుంటాను. అందంకంటే అభినయంతో చేసిన పాత్రలే శాశ్వతం' అంటోంది టాబూ.

